# టోల్‌ప్లాజా విధుల నిర్వహణపై ప్రత్యేక శిక్షణ

ఒంగోలు టూటౌన్, న్యూస్‌లైన్: టోల్‌ప్లాజాలలో ఉద్యోగాలకు ఎంపికైన యువతి, యువకులకు విధుల నిర్వహణపై స్థానిక టీటీడీసీలో మంగళవారం నుంచి ప్రత్యేక శిక్షణనిస్తున్నారు. ఇందిరా క్రాంతి పథం ద్వారా ముంబైకి చెందిన ఎస్.జి.ఎంటర్‌ప్రైజెస్ సంస్థ నేషనల్ హైవేపై నిర్వహించే టోల్‌పాజాలలో ఉద్యోగాలకు ఎంపిక చేసిన వీరికి పీపల్ ట్రీ వెంచర్స్ సంస్థ శిక్షణ ఇస్తోంది. టోల్ కలెక్టర్, లైన్ అసిస్టెంట్, లైన్ సూపర్‌వైజర్స్, హెచ్‌ఆర్ ఎగ్జిక్యూటివ్స్, క్యాషియర్స్, అకౌంటెంట్ వంటి పోస్టులలో ఎంపికైన 105 మందికి మూడు బ్యాచ్‌లుగా విభజించి శిక్షణ నిస్తున్నారు. ప్రతి బ్యాచ్‌లో 30 మంది చొప్పున పది రోజులు శిక్షణనిస్తామని నిర్వాహకులు తెలిపారు.

Published in 'SAKSHI' News Paper

D.O.P : 9th Feb, 2011.